# జర్నలిస్ట్ వార్త

RNI NO:Title-Code:-TELTEL02102

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...




4లో.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 213 శనివారం 10 ఆగష్టు 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

## ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో రేవంత్ రెడ్డి

ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపు

అడోబ్ సీఈవో శంతన్ నారాయణ్‌తో సింఎం భేటీ

రాష్ట్రంలో ప్రాజెక్టులపై ఆసక్తి

2లో.

రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.




# మనీశ్ సిసోడియాకు బెయిల్



2లో.

సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

మళ్లీ ట్రయల్ కోర్టుకు పంపడమంటే

వైకుంఠపాళి ఆడినట్లేనని సుప్రీం వ్యాఖ్య

17 నెలల తర్వాత బయటకు రానున్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టు చేసిన సీబీఐ



# సుంకిశాల ఘటన పాపం మీదే

- మీ తప్పులను మాపై వేయకండి
- హైదరాబాద్‌తో పాటు నల్గొండకు తాగునీరు అందించే ప్రాజెక్ట్
- ముందుగా దాన్ని మీ పార్టీ నేతలే వ్యతిరేకించారు
- అయినా.. పట్టుదలతో కేసీఆర్ పనులు చేపట్టారు
- గోడ కూలడానికి సీఎం రేవంత్‌దే బాధ్యత
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు

2లో.



# బంగ్లాదేశ్‌లో దాడులపై భారత్ భద్రత కమిటీ

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు...

మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఐదుగురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ

2లో.

భారతీయులు, హిందువులు, మైనార్టీల భద్రతను పర్యవేక్షించనున్న కమిటీ

బంగ్లాదేశ్‌లో హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు




# ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ



2లో.

కాళేశ్వరంలో ప్రజల సొమ్ము లూటీ

సీతారామ ప్రాజెక్టులోనూ 8వేల కోట్లు కాజేశారు

ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన పొంగులేటి

# అమన్ కంచుమోత

పారిస్: ఒలింపిక్స్‌లో భారత్ మరో పతకం సాధించింది. శుక్రవారం రెజ్లింగ్‌లో భారత ఆటగాడు అమన్ సెహ్రావత్ కాంస్య పతకం సాధించాడు. పురుషుల 57 కిలోల ఫ్రీస్టయిల్ విభాగంలో అమన్ సెహ్రావత్ ఈ పతకం సొంతం చేసుకున్నాడు. కాంస్యం కోసం జరిగిన పోరులో అమన్ 135 తేడాతో డారియన్ (ప్యూర్టోరికా)పై జయభేరి మో గించాడు. ఆరంభంలో అమన్ కాస్త వెనుకబడ్డాడు. తొలి రౌండ్‌లో డారియన్ పైచేయి సాధించాడు.

కానీ ఆ తర్వాత అమన్ అనూహ్యంగా పుంజుకున్నాడు. అద్భుత ఆటతో ప్రత్యర్థిని హడలెత్తించాడు. తొలి హాఫ్ ముగిసే సమయానికి 63 ఆధిక్యంలో నిలిచాడు. తర్వాత మరింత మెరుగైన ప్రదర్శనతో అలరించాడు. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా లక్ష్యం దిశగా సాగాడు. ఇదే క్రమంలో అలవోక విజయం సాధించి పతకం దక్కించుకున్నాడు. అమన్ పతకంతో పారిస్ ఒలింపిక్స్‌లో భారత పతకాల సంఖ్య ఆరుకు చేరింది. ఈ క్రీడల్లో భారత్ ఇప్పటి వరకు ఐదు కాం స్య పతకాలు, ఒక రజతం గెలుచుకుంది.









# హిజాబ్ నిషేధంపై సుప్రీంకోర్టు స్టే

అమ్మాయిలు బొట్టు పెట్టుకోవడాన్ని నిషేధించగలరా?

: హిజాబ్ నిషేధంపై కాలేజీకి సుప్రీంకోర్టు ప్రశ్న

హిజాబ్ ధరించడాన్ని నిషేధించిన ముంబయిలోని ఓ కాలేజీ

2లో.

హైకోర్టులో సవాల్ చేసిన విద్యార్థి సంఘాలు

# రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

హైదరాబాద్, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది..' అని స్పష్టం చేశారు. ÷ాబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీ వ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ , మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సభలో మాట్లాడారు. హైదరాబాద్ ను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్కు టెక్నాలజీ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్ తో పాటు టైర్ 2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేయటంతో పాటు తయారీ రంగాన్ని విస్తరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమతుల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఎంచుకున్నారని, ఈ వృద్ధిని సాధించేందుకు అందరూ కలిసిరావాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మెరికాలోని అన్ని ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా.. ఈ అలయెన్స్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివర్లో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయెన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రఖ్యాత అడోబ్ సిస్టమ్స్ సీఈవో శంతను నారాయణ్‌తో భేటీ అయ్యారు. ఫ్యూచర్ స్టేట్ తెలంగాణకు పెట్టుబడులు లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ప్రస్తుతం కాలిఫోర్నియాలోని పలువురు గ్లోబల్ బిజినెస్ లీడర్లతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. అడోబ్ సీఈవోతో సమావేశంలో సీఎం తోపాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 ఫ్యూచర్ సిటీ నిర్మాణం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు ప్రణాళికలపై శంతను నారాయణ్ ఆసక్తి కనబరిచారు. రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించారు. టెక్ విజనరీ శంతను నారాయణ్ ను కలుసుకోవటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# సుంకిశాల ఘటన పాపం మీదే: కేటీఆర్

హైదరాబాద్ ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):
సుంకిశాల ప్రాజెక్టుకు పునరుజ్జీవం తెచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. హైదరాబాద్ నీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టు మొదలుపెట్టారని, అయితే దానిని నల్లగొండ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీతో కలిసి ఇవాళ కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ%ొ% నాగార్జునసాగర్‌లో డెడ్‌స్టోరేజీ ఉన్నా హైదరాబాద్‌కు నీటికష్టాలు రాకూడదనే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సాగు, తాగునీటి కోసం సుంకిశాల ఉపయోగపడుతుందని చెప్పారు.
హైదరాబాద్ కు తాగునీటి కోసం..కృష్ణానదికి నాలుగేండ్లు నీళ్లు రాకపోయినా ప్రాజెక్టుతో ఇబ్బందులు రావని స్పష్టం చేశారు. ఢిల్లీ, బెంగళూరు, చెన్నైలో నీటికోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హైదరాబాద్‌లో నీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితి లేదని చెప్పారు. హైదరాబాద్‌కు 50 ఏండ్లు తాగునీటి అవసరాలకు సరిపడేలా తమ హయాంలో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.
సుంకిశాల ఘటనను ప్రభుత్వం ఎందుకు తొక్కిపెట్టిందని ప్రశ్నించారు. ఆగస్టు 2న ఉదయం 6 గంటలకు ఘటన జరిగితే ప్రభుత్వానికి సమాచారం లేదా లేక విషయాన్ని కప్పిపెట్టారా అని ప్రశ్నించారు. ఒకవేళ తెలియకపోతే ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. త్వరత్వరగా పనులు చేయాలని హడావుడిగా గేట్లు పెట్టడంతోనే ప్రమాదం జరిగిందన్నారు. ప్రభుత్వ నిర్వహణ లోపంతో గోడ కూలిందన్నారు. పనులు చేస్తున్న ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ఘటనపై న్యాయ విచారణ చేయాలన్నారు. సుంకిశాల గోడ కూలిన ఘటలో తమ ప్రభుత్వంపై రేవంత్ సర్కార్ అసత్య ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు.మున్సిపల్ శాఖను తనవద్దే పెట్టుకున్న సీఎం రేవంత్ ఈ ఘటనకు బాధ్యత వహించాలన్నారు. మేడిగడ్డలో ఏమైనా జరిగితే కేంద్రం స్పందిస్తుందని, ఇప్పుడు బీజేపీ ఏం చేబుతుందని కేటీఆర్ నిలదీశారు. మేడిగడ్డ ఘటనను ఎన్నికలున్నప్పటికీ తాము దాచిపెట్టలేదని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం సాగు, తాగునీటికి ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు కూడా వేగంగా చేశామన్నారు. సుంకిశాల ప్రమాదం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు. పరిపాలన చేతగాక కేసీఆర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.హైదరాబాద్‌లో శాంతి భద్రతలు సరిగ్గా లేవన్నారు. పేర్లు మార్చడమేనా మార్పు అంటే అని ఎద్దేవా చేశారు. వీళ్లకు సరుకు లేదు.. సబ్జెక్టు లేదని విమర్శించారు. బ్యారేజ్ గేట్లు ఎప్పుడు దించుతారో కూడా తెలియదని చెప్పారు. కాళేశ్వరం ఫెయిలైతే అన్ని రిజర్వాయర్లకు నీళ్లు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. నీళ్ల విషయంలో కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఆరోపణల చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి చేతగాని తనంతోనే ఈ అంశాన్ని దాచిపెట్టారని ఆరోపించారు. మంచి అయితే వారి ఖాతాలో, చెడు అయితే తమ ఖాతాలో వేస్తున్నారని విమర్శించారు. సుంకిశాలను త్వరలో బీఆర్ఎస్ బృందం సందర్శిస్తుందని చెప్పారు. రిటైర్డ్ ఇంజినీర్లను కూడా తీసుకెళ్తామన్నారు.

# ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

**కాలేశ్వరంలో ప్రజల సొమ్ము లూటీ**
**సీతారామ ప్రాజెక్టులోనూ 8వేల కోట్లు కాజేశారు**
**ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన పొంగులేటి**



ఖమ్మం ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమారు ఆరోపించారు. కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూటీ చేశారని ఆరోపణలు చేశారు. శుక్రవారం నాడు ఏన్కూర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సీతారామతో లక్షా 35 వేల ఎకరాలు వైరా, లంకా సాగర్ ప్రాజెక్టులు మైనర్ ఇరిగేషన్‌లో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉన్నా అధిగమిస్తామని అన్నారు. లక్షా 75 వేల ఎకరాలు సాగులోకి మొదటి విడతలో తీసుకురాబోతున్నామని చెప్పారు. రైతుల రుణమాఫీ



చేశామని తెలిపారు. రూ.లక్షా 50 వేల నుంచి 2లక్షల వరకు బ్యాంకులో రుణం ఉన్న అన్నదాతలకు మాఫీ చేస్తామని, రూ.31వేల కోట్లు రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని.. అయినా రైతుల ప్రభుత్వం కాబట్టి రుణమాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణాలు దాటిన రైతులు నగదు చెల్లించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని అన్నారు. మొదటి విడతగా 4లక్షల ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. హెల్త్ కార్డు... తెల్లరేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామని ప్రకటించారు.
ధరణీ అనే భూతంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మోక్షం కల్పిస్తామని తెలిపారు. అద్భుతమైన రెవెన్యూ చట్టం తీసుకుని రాబోతున్నామని స్పష్టం చేశారు. 80 వేలు పుస్తకాలు చదివిన దొరవారు సూచనలు చేస్తే పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరి కలను నెరవేరుస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూమి, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# మనీశ్ సిసోడియాకు బెయిల్..

ఢిల్లీఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):
ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీశ్ సిసోడియాకు ఎట్టకేలకు బెయిల్ లభించింది. లిక్కర్ పాలసీ కేసులో సుమారు 17 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్న సిసోడియా జైలు నుంచి బయటకు అడుగుపెట్టనున్నారు. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారం విచారణకు చేపట్టింది. ఈ సందర్భంగా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కేసు విచారణను సాగదీయడం సరికాదని, వేగంగా విచారణ పూర్తిచేయాలని కోరే హక్కు సిసోడియాకు ఉందని పేర్కొంది.ట్రయల్ జరుగుతోందనే పేరుతో అనుమానితుడిని నిరవధికంగా జైలులో ఉంచుతామని అంటే ఒప్పుకోబోమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈమేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ఈ కేసును విచారించారు. సిసోడియాను మళ్లీ ట్రయల్ కు పంపడమంటే అతడితో వైకుంఠపాళీ ఆడించినట్లేనని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఇది ఆయన ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని కూడా వ్యాఖ్యానించారు. బెయిల్ ఇవ్వకుండా సుదీర్ఘ కాలంపాటు జైలులో ఉంచడం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకారయోగ్యం కాదన్నారు.
బెయిల్ ఇవ్వకపోవడం అనుమానితుడిని శిక్షించడంగా భావించకూడదనే విషయాన్ని కింది కోర్టులు మరిచిపోయాయంటూ జస్టిస్ బీఆర్ గవాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా, ఈ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సీబీఐ సాక్షులుగా పేర్కొన్న 493 మంది ఇచ్చిన స్టేట్ మెంట్ లలోనూ మనీశ్ సిసోడియా కేసు ట్రయల్ ను మరింత పొడిగించేందుకు ఎలాంటి అవకాశాలు తమకు కనిపించలేదని వ్యాఖ్యానించారు.

# బంగ్లాదేశ్ లో దాడులపై భారత్ భద్రత కమిటీ

ఢిల్లీఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):
బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీలపై దాడులు జరుగుతుండటంతో నరేంద్రమోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మైనార్టీలపై దాడుల ఘటన మీద భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లోని పరిస్థితులను... సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్రం ఐదుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనార్టీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీని నియమించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ వెల్లడించింది.బంగ్లాదేశ్ లోని భారతీయులు, హిందువులు, మైనార్టీల భద్రత, సౌకర్యాలకు సంబంధించి అక్కడి హోంమంత్రిత్వ శాఖ అధికారులతో ఈ కమిటీ చర్చలు జరుపుతుంది. ఈ కమిటీలో బీఎస్ఎఫ్ సౌత్ బెంగాల్ ఐజీ, బీఎస్ఎఫ్ త్రిపుర ఐజీ, ఇండియన్ ల్యాండ్ పోర్ట్స్ అథారిటీకి చెందిన ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సభ్యుడు, సెక్రటరీ సభ్యులుగా ఉంటారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడి మైనార్టీ వర్గాల భద్రత కోసం ఈ కమిటీని ఏర్పాటు చేశామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు.ఇస్లామిక్ ఛాందసవాదులు బంగ్లాదేశ్‌లోని హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సోమవారం మొదలైన దాడుల్లో ఇప్పటి వరకు వందలాది మంది మృతి చెందారు. దాడుల భయంతో హిందువులు సహా చాలా మైనార్టీ కుటుంబాలు మూకుమ్మడిగా వలస బాట పట్టాయి. వారు భారత్‌లోకి వచ్చేందుకు యత్నిస్తున్నారు.పశ్చిమ బెంగాల్ సరిహద్దులోని ఠాకూర్‌గావ్, పంచగఢ్ ప్రాంతాలకు వేలాదిమంది హిందువులు చేరుకున్నారు. పలుచోట్ల ఇళ్లు, దుకాణాలతో పాటు దేవాలయాల్లోని విలువైన వస్తువులను సైతం దుండగులు దోచుకువెళ్లినట్లుగా తెలుస్తోంది. అక్కడే ఉంటే చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు.

# హిజాబ్ నిషేధంపై సుప్రీంకోర్టు స్టే

ఢిల్లీఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):
మహారాష్ట్ర రాజధాని ముంబయిలోని ఓ కాలేజీ అమ్మాయిలు హిజాబ్‌ను ధరించడంపై నిషేధించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కాలేజీ ఇచ్చిన సర్క్యులర్‌పై నవంబర్ 18 వరకు సుప్రీంకోర్టు స్టే విధించింది. అమ్మాయిలు బొట్టుబిళ్లలు పెట్టుకోవడం, లేదా తిలకం దిద్దుకోవడాన్ని కూడా ఇలాగే నిషేధిస్తారా? అని సుప్రీంకోర్టు బెంచ్ ప్రశ్నించింది. విద్యార్థినులకు వారు ధరించే దుస్తులపై స్వేచ్ఛ ఉండాలని, కాలేజీలు వారిని వేషదారణపై బలవంతం చేయకూడదని పేర్కొంది. భారత్‌లో అనేక మతాలు ఉన్నాయని తెలిసి ఇలా చేయడం దురదృష్టకరమని పేర్కొంది.అయితే ముస్లిం విద్యార్థినులను హిజాబ్ ధరించడానికి అనుమతిస్తే హిందూ విద్యార్థులు కాషాయ కండువాలు ధరించే అవకాశాలు ఉన్నాయని కాలేజీ సుప్రీంకోర్టు బెంచ్ దృష్టికి తీసుకువెళ్లింది. దీనిని రాజకీయం చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. హిజాబ్‌పై మధ్యంతర ఉత్తర్వులను దుర్వినియోగం చేయవద్దని, అలా జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చునని ఆ కాలేజీకి అత్యున్నత న్యాయస్థానం సూచించింది. అలాగే, తరగతి గదుల్లో బురా?లు ధరించవద్దని, క్యాంపస్‌లో మతపరమైన కార్యకలాపాలకు అనుమతి లేదని సుప్రీంకోర్టు వెల్లడించింది.క్యాంపస్‌లో హిజాబ్ వంటివి ధరించకూడదంటూ కాలేజీ జారీ చేసిన సర్క్యులర్‌ను కొన్ని విద్యార్థి సంఘాలు బాంబే హైకోర్టును ఆశ్రయించాయి. కాలేజీ నిర్ణయాన్ని హైకోర్టు స్వాగతించింది. దీంతో విద్యార్థి సంఘాలు సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. కాలేజీ విధించిన షరతులపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. ఈ విషయమై నవంబర్ 18వ తేదీలోగా స్పందనను తెలియజేయాలని ముంబయి ఎడ్యుకేషన్ సొసైటీని సుప్రీంకోర్టు కోరింది. ఈ మేరకు కళాశాలకు నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను వాయిదా వేసింది.

# కోకాపేట్ లో దారుణం...

## బాలుడి పురుషాంగాన్ని కొరికేసిన వీధి కుక్క..





(రాజేంద్రనగర్)ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):
రంగారెడ్డి జిల్లా కోకాపేటలో దారుణం చోటు చేసుకుంది.వీధి కుక్క దాడిలో ఏడేళ్ల చిన్నారి తీవ్రంగా గాయపడ్డాడు.ఇంట్లోకి చొరబడిన వీధికుక్క బాలుడి పురుషాంగాన్ని కొరికేసింది.దీంతో బాలుడు నొప్పితో విలవిల్లాడిపోయాడు. బాలుడి అరుపులు విన్న స్థానికులు వీధి కుక్కని తరిమేశారు. తీవ్రంగా గాయపడిన చిన్నారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా నర్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట్ సబితా నగర్‌లో ఓ కుటుంబం గుడిసె వేసుకొని జీవనం సాగిస్తుంది.ఇవాళ ఉదయం గుడెసెలోకి ప్రవేశించిన వీధి కుక్క.. ఏడేళ్ల దివ్యాంగ బాలుడిపై విచక్షణారహితంగా దాడి చేసింది.బాలుడి పురుషాంగాన్ని సగానికి పైగా కొరికేసింది.ఈ ఘటనతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. నొప్పితో విలవిల్లాడిపోయాడు. వెంటనే స్పందించిన కుటుంబసభ్యులు బాలుడిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం బాలుడి పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు వెల్లడించారు.

# రుణమాఫీ రైతన్నలకు వరం



## - సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి

చెన్నారావుపేట, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త): రుణమాఫీ రైతులకు వరం లాంటిదని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట సొసైటీ కార్యాలయం ఆవరణలో రుణమాఫీ పొందిన రైతులకు పంట రుణాల రెన్యువల్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో రైతులు తీసుకున్న పంట రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1లక్ష 50 వేల వరకు రుణమాఫీ చేయడం రైతులకు వరం అన్నారు. రుణమాఫీకి సంబంధించిన పంట రుణాల రెన్యువల్ చెక్కులను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 2024 - 25 సంవత్సరానికి గాను పంట రుణాలను రెన్యువల్ చేసుకొని, సంఘ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మజ్జిగ రాంబాబు, జంగిలి రాజు, ఇస్లావత్ గోపి, గూల్ల కవిత, ఎడ్ల మంజుల నారాయణరెడ్డి, జున్నుతుల రమాదేవి మహేందర్ రెడ్డి, బానోతు పూల్ శంకర్, కంచ కోమల, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి నరసయ్య, చిట్టె రవి కుమార్, గంగిడి మౌనిక్ రెడ్డి, సొసైటీ సీఈవో చిట్టె రవి, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల వారీగా పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలి...

సొసైటీ పరిధిలోని రైతులు పంట రుణాలను గ్రామాల వారిగా రెన్యువల్ చేసుకోవాలని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి కోరారు. సోమవారం అక్కల్ చెడ, అమీనాబాద్, కోనాపురం, మంగళవారం మగ్దుంపురం, జల్లి, కొత్తూరు, బుధవారం చెన్నారావుపేట, ఎల్లాయ గూడెం, గురువారం ఉప్పరపల్లి, రాగంపేట, శుక్రవారం రాజ పల్లె, ముదిగొండ, శనివారం పాపయ్యపేట, చంద్రుగొండ గ్రామాల రైతులకు రెన్యువల్ చేయడం జరుగుతుందని సూచించారు. రైతులు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, వన్ బి, ఆధార్ జిరాక్స్, 2 పాస్ ఫోటోలు, ఈసి తీసుకొని వచ్చి పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని కోరారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయ దర్వాజ ప్రతిష్టాపన



చెన్నారావుపేట, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త): చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో శుక్రవారం ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయ దర్వాజ ప్రతిష్టాపించారు. అదే గ్రామానికి చెందిన దాత అన్నబోయిన సారంగం పెద్దమ్మ తల్లి దేవాలయానికి దర్వాజను అందించారు. ముదిరాజ్ కులస్తులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించి, వేదమంత్రాలతో దర్వాజను ప్రతిష్టాపించారు. పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణంలో భాగంగా ముదిరాజ్ కులస్తుల క్షేమంగా ఉండాలని, గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో నివసించాలని, అర్చకులు శివకృష్ణ చార్యులు స్థానిక ప్రజలను దీవించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మండల కుమారస్వామి, కీసరి సాంబరాజు, మండల నరసింహారాములు, మండల అనిల్, కీసరి శివ, గ్రామ పెద్దలు ఎడ్ల నారాయణరెడ్డి, బానాపురం రాజు, గుండాల మహేందర్, ఆవుల రాములు, కళ్లెపు రవీందర్, పున్నం నర్సయ్య, చిలువేరు ఐలయ్య, ఇందూరి నర్సిరెడ్డి, పురం మల్లయ్య, గోనె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్

## - అందజేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు



చెన్నారావుపేట, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త): నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాల వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ 88 వేల చెక్కులను మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ చేతుల మీదుగా అందించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో 88 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకి అందించడం జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ బద్రు నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్, బొంత శ్రీను, కుండే కుమారస్వామి, జోరు వీరయ్య, హనుమా నాయక్, ప్రతాప్ రెడ్డి, చెవ్వ వెంకన్న, మెంతుల రమేష్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు చెట్లే ఆధారం

## - మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి



రాయపర్తి, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త): మానవ మడగడుకు చెట్లే ఆధారమని స్పెషల్ అధికారి, మత్స్యశాఖ అధికారి నాగమణి అన్నారు. శుక్రవారం భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని వారు తెలిపారు. మండలంలోని కొండూరు గ్రామంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని వారు సూచించారు. చెట్లు పెంచడం మానవాళికి మనుగడ సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీఓ జి.కిషన్, ఎంపీఓ కూచన ప్రకాష్, ఏపీవో కుమార్, పంచాయతీ కార్యదర్శులు రాజు, మహేందర్, అంబేద్కర్, మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం



రాయపర్తి, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా వర్ధన్నపేట సబ్ డివిజన్ సన్నూరు గ్రామంలో నేడు రెండు 2 పాటు విద్యుత్ అంతరాయం జరగనున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. సన్నూర్ 33 /11 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు సన్నూరు ఫీడర్ కు చెందిన గ్రామాలకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ కసం నిఖిల్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయానికి సన్నూరు గ్రామాలకు ప్రజలు గమనించి, విద్యుత్ అధికారులకు సిబ్బందికి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



చెన్నారావుపేట, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు బాధ్యతగా భాగస్వాములు కావాలని ఎంపీడీవో శ్రీవాణి, స్పెషలాఫీసర్ బాలాజీ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పచ్చదనాన్ని మెరుగు పర్చేలా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. దీంతో మన జీవన ప్రమానాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ రాజు, ఏపీఓ అరుణ, ఏపీఎం ఈశ్వర్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ వీరన్న, ఈసీ కిషోర్, సీఏ సురేందర్, మహిళా సంఘం అధ్యక్షురాలు హైమావతి, మహిళా సంఘం సభ్యులు గ్రామ పెద్దలు, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వనమహోత్సవం

వరంగల్ బ్యూరో, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త): స్వచ్ఛదనం పచ్చదనంలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం



జిడబ్ల్యూఎంసీ పరిధిలో మొక్కలు నాటారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15వ, డివిజన్ రెడ్డిపాలెం రుద్రమదేవి కూడలి సెంట్రల్ మీడియన్ లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, కార్పొరేటర్ మనోహర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గుంతలు పూడ్చివేత

## - హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు





చెన్నారావుపేట, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త): ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల పరిధిలోని రహదారిపై గుంతలు పూడ్చివేశారు. చెన్నారావుపేట మండల పరిధిలోని కూత వేటు దూరంలో ఉన్న జోజిపేట, తిమ్మరాయనపహాడ్, పాపయ్య పేట, బొజేరువు గ్రామాల ప్రజలు ప్రతీ రోజు మండల కేంద్రం నుంచి నర్సంపేట పట్టణానికి ప్రయాణం చేస్తుంటారు. రహదారి గుంతలుగా ఏర్పడి ప్రయాణం చేయాలంటే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. రహదారిపై ప్రయాణికుల కష్టాలను స్థానిక శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి స్థానిక నాయకులు తీసుకుపోవడంతో వెంటనే పనులు ప్రారంభించాలని వారు ఆదేశాలు జారీ చేశారు. దీంతో రహదారిలో ఏర్పడ్డ గుంతలను పూడ్చడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు పనులు ప్రారంభించడానికి సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మరి కొన్ని రోజుల్లో తిమ్మరాయనపహాడ్ క్రాస్ రోడ్డు నుండి బొజేరువు వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు ఏటుకూరి జయరాజ్, ప్రభాకర్, బిక్షపతి తెలిపారు.

# జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

వరంగల్ బ్యూరో, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త): జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మండలంలోని లక్నపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. విద్యార్థి జన్మదినం సందర్భంగా విద్యార్థిచేత మొక్కను నాటించి, నాటిన మొక్కలను బాధ్యతతో సంరక్షించాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతనం పచ్చదనంపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో



విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో గత 5 రోజులుగా పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో చేసిన స్వచ్ఛత పనుల గురించి కలెక్టర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛందనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించి, తమ గృహాలను పరిసరాలను గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా, పిచ్చి మొక్కలు పెరగకుండా శుభ్రంగా ఉంచుకొని, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. జడ్. పి. హెచ్. ఎస్ పాఠశాలలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం లక్నేపల్లి గ్రామపంచాయతీలో గల అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా బీసీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ పొలాల బాట



చెన్నారావుపేట, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త): విద్యుత్ శాఖ పొలం బాటనే అనే కార్యక్రమాన్ని వరంగల్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతులను పొలాల వద్ద కలుసుకొని ప్రమాదాలు జరగకుండా పాటించాల్సిన జాగ్రత్తలు, మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవడం వల్ల నాణ్యమైన విద్యుత్తును వాడుకోవడం పై సూచనలు ఇస్తూ, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్ ని మీటర్ల ద్వారానే వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఈ ఆనందం నర్సంపేట డిఈ శ్రీధర్, చెన్నారావుపేట ఏఈ, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ



వర్ధన్నపేట, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణ పరిధిలోని 7వ, వార్డు ప్రభుత్వ కళాశాల, 8 వవార్డులోని ప్రభుత్వ హాస్పిటల్ లో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా, వార్డు కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తోటకూరి రాజమణి, హాస్పిటల్ సూపరింటెండెంట్ రాంమూర్తి, ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ వెంకన్న, వార్డు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి






వరంగల్ బ్యూరో, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఉదయం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో నిర్వహించే వేడుకల్లో జండా వందన కార్యక్రమాన్ని అవసరమైన అన్ని ఏర్పాట్లు, వేదికను అలంకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఇతర అతిధులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు.
తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ లో రైన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించి, సాధించిన ప్రగతిని చాటి చెప్పేలా ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగేలా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.
అంబులెన్స్ అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆయా శాఖలలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు గడువులోగా అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జెడ్పిసిఈఓ రామిరెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడికాయ దొంగ మాదిరే కేటీఆర్ తీరు

### మంత్రి కొండా సురేఖ ఎద్దేవా



హైదరాబాద్ ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):

గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా మాజీ మంత్రి కేటీ రామారావు తీరుందని మంత్రి కొండా సురేఖ ఎద్దేవా చేశారు.
గతంలో కేటీఆర్ అమెరికా పర్యటన ఎందుకు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో పెట్టుబడులు అంటూ వివిధ కంపెనీలతో చేసుకున్న ఎంవోయూలన్నీ కూడా బోగస్సేనని ఆరోపించారు. శుక్రవారం ఆమె తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అడ్డగో లుగా లక్షల కోట్లు దోచుకుందని, కాళేశ్వరం, మిషన్ కాకతీయ, దళితబంధు, మిషన్ భగీరథ అన్నీ కుంభ కోణాలేనని ఆమె ఆరోపించారు. రాష్ట్రం బాగుపడాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన సాగుతోందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు పనిగట్టుకుని రేవంత్ తమ్ముడిపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

# ఘనంగా ఆదివాసీ దినోత్సవం

### ఆదివాసీలది ప్రాచీన సంస్కృతి దీని పరిరక్షణకు ప్రభుత్వం కృషి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి






హైదరాబాద్,ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించింది. హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కుమ్రం భీమ్ ఆదివాసి భవన్ లో జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ంచాయితీరాజ్ శాఖామాత్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసులది ప్రత్యేకమైన సంస్కృతి అని, ఈ సంస్కృతి పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని కొనియాడారు. సీతక్క మాట్లాడుతూ 'ఆదివాసీ సంస్కృతి ప్రత్యేకమైనది, ప్రాచీనమైనది, శాస్త్రీయ మైనదని, ఒకప్పుడు ధనికులు చీదరించుకున్న ఆదివాసీ సంస్కృతే ఇప్పుడు శాస్త్రీయమైనదని, ఆరోగ్యకరమైనదని పాటిస్తున్నారు. ఉదాహరణగా ఇప్ప పువ్వులను తీసుకుంటే... ఇప్ప పువ్వు, కాయల నుంచి ఎన్నో రకాల ఆహార పదార్థాలు, నూనెలు, చివరికి కల్లును కూడా ఆదివాసీలు తయారు చేసుకుంటారు. కాబట్టి ఇప్ప పువ్వుల చెట్టు వంటి ఎన్నో రకాల చెట్లను ఆదివాసీలు కొట్టక అటవీ సంరక్షణ చేస్తుంటారు. ఇలాంటి ఆదివాసీ జీవనమే నాగరిక ప్రజలకు కూడా ఆదర్శం, ఆచరణీయం' అన్నారు. వేడుకలలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన తెగలకు చెందిన ఆదివాసీ కళాకారులు తమ ఆటపాటలతో అతిథులను ఆహ్వానం పలికారు. అనంతరం అతిథులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద, కుమ్రం భీమ్, రాంజీ గోండ్ విగ్రహాల వద్ద పూజలు చేశారు. ఆ తరువాత ఆదివాసీ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ ఉత్పత్తులు, హస్తకళలను తిలకించి కొన్ని కళాఖండాలను కొనుగోలు చేశారు. కార్యక్రమాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులు, ఆటగాళ్లు, కుటీర పరిశ్రమల బృందాలను అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జాటోత్ రాంచందర్ నాయక్, డాక్టర్ మురళీ నాయక్ భూక్యా (మహబూబాబాద్), బెల్లయ్య నాయక్, ట్రైకార్ ఛైర్మన్, డా ఎ.శరత్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కె. సీతాలక్ష్మి, సెక్రటరీ, గురుకులం, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, కుల పెద్దలు, మేడారం జాతర పూజార్ల సంఘం అధ్యక్షులు దిద్దబోయిన జగ్గారావు బృందం తదితరులు పాల్గొన్నారు. అతిథులకు ఆదివాసీ వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వాలు మారినా..?

## ప్రభుత్వ ఉపాధ్యాయుల పనితీరు మారలేదు

**రాయపర్తి, ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):**



లక్షల రూపాయలు చెల్లించలేని అవినీతి కుటుంబా ల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల్లోనే చదివించుకుంటున్నారు. ప్రైవేటు పాఠశాలలకు పంపించే ఆర్థిక స్థోమత లేని నిరుపేద తల్లిదండ్రులకు చెందిన విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులే తమ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. దీనికి నిదర్శనమే ఉపాధ్యాయులు సమయపాలనను పాటించకుండా, పాఠశాలలు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలను వార్త జర్నలిస్ట్ దినపత్రిక సందర్శించగా పాఠశాలకు సంబంధించిన ఇద్దరు ఉపాధ్యాయులకు, ఒక్కరు పాఠశాలకు వచ్చి మధ్యాహ్నం 1: 43 నిమిషాలకు పాఠశాలకు తాళము వేసి వెళ్లిపోయారు. సమయానికి రాకపోవడంమే కాకుండా, పాఠశాల సమయం ముగియకముందే తిరిగి ఇంటికి వెళ్లి పోవడం పట్ల స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉపాధ్యాయులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, సమయాపాలను పాటించకపోవడంతో విద్యార్థులకు విద్యాబోధన కుంటుపడుతుంది. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉప్ఆద్యాయులపై ఉన్నప్పటికీ, వారి తీరు అందరికీ విస్మయాన్ని గురిచేస్తుంది. మా బడి మా ఇష్టం అనే విధంగా పాఠశాల నిర్వహణ కొనసాగిస్తున్నారని మండల కేంద్రంలో చర్చ సాగుతోంది. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పని చేస్తున్నారు. శుక్రవారం పాఠశాల సమయానికి ఒక్కరైనా రాకపోవడంతో గ్రామంలో చర్చ జరుగుతోంది. ఇలా సమయం పాటించని ఉపాధ్యాయులపై విద్యాశాఖ ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు. ఈ విషయంపై సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుని సమాచారం కోరగా ఆ యొక్క పాఠశాల ఒక్కరు ఉపాధ్యాయులు సెలవు, ఎలాంటి సమాచారం లేదని మరో ఉపాధ్యాయులు గూడెల్లి వెంకటేశ్వర్లు పాఠశాలను వదిలి వెళ్ళిపోయారు.

# రెవెన్యూ అధికారి ఇంట్లో నోట్ల గుట్ట

హైదరాబాద్,ఆగస్టు 9,(జర్నలిస్ట్ వార్త):




ఎసిబి వలలో భారీ తిమింగలం పట్టుబడింది. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా అధికారులు అభివర్ణించారంటే నిందితుడు ఏమేరకు ఆస్తిపాస్తులను వెనకేసుకొచ్చాడో ఇట్టే అర్థమవుతుంది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన ఇంట్లో రూ. 2.93 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆయన బ్యాంకు ఖాతాలో మరో కోటి రూపాయలు ఉన్నట్టు గుర్తించారు. 50 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలతో పాటు విలువైన 17 ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 6.07 కోట్ల రూపాయలుగా ఎసిబి అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా ఎసిబి అధికారులు పేర్కొంటున్నారు. ఎసిబి డిఎస్పి నేతృత్వంలో శుక్రవారం తెల్లవారుజామున నగరంలోని వినాయక్‌నగర్‌లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంటికి వెళ్లి సోదాలు మొదలుపెట్టారు. అదే సమయంలో మూడుచోట్ల ఎసిబి అధికారులు తనిఖీలు చేశారు. ఆయా సోదాల్లో భాగంగా ఆయన ఇంట్లో భారీగా నగదు లభ్యం కావడంతో కౌంటింగ్ మిషన్‌లను అప్పటికప్పుడు తెప్పించి నగదును లెక్కించారు. నగదు నిల్వలను చూసి ఎసిబి అధికారులు సైతం నివ్వెరపోయారు. చిన్న చిన్న మూటల్లో 500 రూపాయలను కట్టలు కట్టి ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆయన ఇంట్లో ఉన్న ఆభరణాలతో పాటు నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలలో విలువైన స్థలాలకు సంబంధించి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాల విలువ సుమారు 6 కోట్ల పైచిలుకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అలాగే నరేందర్‌తో పాటు ఆయన భార్య, తల్లి బ్యాంకు ఖాతాల్లోనూ కోటి రూపాయలు సైతం గుర్తించారు. నిందితుడు నరేందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నరేందర్ మున్సిపాలిటీలో క్లర్క్‌గా ప్రస్థానం మొదలుపెట్టి రెవెన్యూ అధికారిగా 20 ఏళ్లుగా పాతుకుపోయి పనిచేస్తున్నాడు. గతంలోనూ అధికారులు నరేందర్ అక్రమాలను గుర్తించి ఒక్కసారి సస్పెండ్ చేశారు. తాజా దాడులు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి.

జర్నలిస్ట్ వార్త
RNI NO:Title-Code:-TELTEL02102
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక
శనివారం 10 ఆగష్టు 2024



కీర్తిసురేశ్

# నేను ఒంటరినని చెప్పలేదే

కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని నటి కీర్తి సురేశ్ తెలిపారు. తాను నటించిన చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పొందాయని.. దాంతో చాలామంది తనని విపరీతంగా విమర్శించారని ఆమె చెప్పారు. వారి మాటల వల్ల కొన్ని సందర్భాల్లో తాను ఎంతో బాధపడ్డానని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పారు. అంతేకాకుండా తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి మాట్లాడుతూ తాను సింగిల్ కాదని తెలిపారు.వర్క్ లైఫ్ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. మనసుకు నచ్చిన చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నా. కెరీర్ ఆరంభంలో నేను యాక్ట్ చేసిన చాలా చిత్రాలు ఎ÷-లాప్ అయ్యాయి. దాంతో నేను ఎన్నో ట్రోల్స్ ఎదుర్కొన్నా. నాకు తెలిసి అత్యధిక ట్రోల్స్ ఎదుర్కొన్న దక్షిణాది నటిని నేనే. 'మహానటి' తర్వాత నాపై ట్రోల్స్ తగ్గాయి. విమర్శలను నేనూ స్వాగతిస్తా. వివరణాత్మక విమర్శల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటా. కానీ, కొంతమంది కావాలని నెగెటివ్ కామెంట్స్ చేస్తుంటారు. వాటిని పెద్దగా పట్టించుకోను. ఎక్కడా రియాక్ట్ కాను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని భావిస్తున్నా అని కీర్తి సురేశ్ తెలిపారు. పెళ్లి గురించి మాట్లాడుతూ.. ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు గౌరవం ఇచ్చుకుంటూ జీవితాన్ని కొనసాగించడమే పెళ్లి అని నా భావన అని అన్నారు. దీంతో విలేకరి సింగిల్‌గా ఉంటున్నారు. బోర్‌గా అనిపించడం లేదా? అని ప్రశ్నించగా.. సింగిల్ అని నేను చెప్పలేదుగా అని నవ్వుతూ బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. కీర్తిసురేశ్ రిలేషన్‌లో ఉన్నారని పలువురు నెటిజన్లు భావిస్తున్నారు. అదే విషయాన్ని ఆమె పరోక్షంగా చెప్పిందనుకుంటున్నారు. కీర్తిసురేశ్ నటించిన తాజా చిత్రం 'రఘు తాత'. సుమన్‌కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. మరోవైపు, ఆమె 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వరుణ్ ధావన్ హీరోగా ఈ సినిమా సిద్ధమవుతోంది.

# ఎన్టీఆర్.ప్రశాంత్ నీల్ కాంబినేషన్ పూజా కార్యక్రమలతో ప్రారంభం




జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో 'ఎన్టీఆర్31' శుక్రవారం పూజా కార్యక్రమాలతో మొదలైంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇరు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' సినిమాలతో సక్సెస్ రేస్‌లో ఉన్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌తో సినిమాను ప్రకటించి చాలాకాలమైంది. తారక్ ఆర్ఆర్ఆర్, తదుపరి దేవర చిత్రాలతో బిజీగా ఉండటం, నీల్ సలార్ షూటింగ్‌తో బిజీగా ఉండటంతో సినిమా ప్రారంభం డిలే అయింది. వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా కోసం అభిమానులు ఎంతో ఆతురతగా ఎదురు చూస్తున్నారు. 2026 జనవరి 9 ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని అందరూ ఓ యాక్షన్ సినిమాలా భావిస్తారని నేను ముందే ఊహించాను. కానీ నేను నా జానర్‌లోకి వెళ్లాలనుకోవట్లేదు. నిజానికిది భిన్నమైన భావోద్వేగాలతో వైవిధ్యభరితంగా ఉండే చిత్రంగా ఉంటుంది. నాకిది చాలా కొత్త కథ' అని అన్నారు. 'ఎన్టీఆర్31' వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పేరు ఖరారు చేసినట్లు వార్తలు వినిపించాయి. అయితే టైటిల్ ఏంటనేది ఇంకా వెల్లడించలేదు. ఈ చిత్రాన్ని కూడా ప్రశాంత రెండు భాగాలుగా తెరకెక్కిస్తారని టాక్ నడుస్తోంది.

# ఏజెంట్ అమ్మాయికి ఓ మంచి ఛాన్స్




ఏజెంట్ మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ సాక్షి వైద్య. ఈ బ్యూటీ మొదటి సినిమానే పాన్ ఇండియా లెవల్ లో రిలీజ్ అయ్యింది. అయితే లక్ మాత్రం కలిసి రాలేదు. ఏజెంట్ బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారింది. తరువాత మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కి జోడీగా గాండీవదారి అర్జున చిత్రంలో సాక్షి వైద్య హీరోయిన్ గా చేసింది. ఈ మూవీ కూడా ఆమెకి ఏ మాత్రం కలిసిరాలేదు. వరుణ్ తేజ్ కెరియర్ లో బిగ్గెస్ట్ ఫ్లాప్ గా ఈ మూవీ నిలిచింది. మొదటి, రెండు సినిమాలలో సాక్షి వైద్యకి బలమైన క్యారెక్టర్స్ పడిన కూడా కమర్షియల్ గా ఆ సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈమెపై పెద్దగా అటెన్షన్ క్రియేట్ కాలేదు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా సాక్షి వైద్య ఛాన్స్ అందుకుంది. అయితే ఈ మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందనేది క్లారిటీ లేదు. ఇదిలా ఉంటే సాక్షి వైద్యకి ఇప్పుడు మరో క్రేజీ ఆఫర్ వచ్చింది. యంగ్ హీరో శర్వానంద్ కి జోడీగా ఆమె నెక్స్ట్ మూవీలో నటించబోతోంది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కబోతోంది. సామజవరగమన మూవీతో రామ్ అబ్బరాజు డైరెక్టర్ గా పరిచయం అయ్యి సక్సెస్ అందుకున్నారు. చాలా గ్యాప్ తీసుకొని ఆయన రెండో సినిమాని ఎనౌన్స్ చేశారు. ఈ మూవీ షూటింగ్ షెడ్యూల్ తాజాగా స్టార్ట్ అయ్యిందంట. ఏకే ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంయుక్త మీనన్ కూడా ఈ మూవీలో ఒక హీరోయిన్ గా నటిస్తోంది. సాక్షి వైద్య ఆగష్టు 12న ఈ మూవీ షూట్ లో జాయిన్ అవుతుందని తెలుస్తోంది. ఈ సినిమాపై సాక్షి వైద్య చాలా హోప్స్ పెట్టుకుంది. శర్వానంద్ ఆమెకి ఎంత వరకు బ్రేక్ ఇస్తాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇక వేళ ఈ మూవీ హిట్ అయితే సాక్షి వైద్యకి తెలుగులో అవకాశాలు పెరుగుతాయని చెప్పొచ్చు. టాలెంటెడ్ యాక్టర్ అనిపించుకున్న ఆమెకి బ్రేక్ ఇచ్చే మూవీ కోసం వెయిట్ చేస్తోంది. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్ గానే రామ్ అబ్బరాజు ఈ చిత్రాన్ని చేస్తున్నారంట. ఇదిలా ఉంటే మనమే సినిమాతో శర్వానంద్ ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేదు.

# మోత మోగించేసిన మురారి




తెలుగులో రీ రిలీజ్ ట్రెండ్ రెండేళ్లుగా ఒక రేంజిలో నడుస్తుండడంలో మహేష్ బాబు అభిమానులది కీలక పాత్ర. రెండేళ్ల కిందట సూపర్ స్టార్ పుట్టిన రోజు సందర్భంగా పోకిరి సినిమా రీ రిలీజ్‌ను ఒక రేంజిలో ప్లాన్ చేసి ఎగ్జిక్యూట్ చేసిన విధానానికి ఇండస్ట్రీ జనాలు కూడా షాకైపోయారు. కొత్త సినిమాల తరహాలో భారీగా షోలు వేయడం.. అవన్నీ అడ్వాన్స్ ఫుల్స్ కావడం.. అభిమానులు థియేటర్ల బయట, లోపల నానా హంగామా చేయడం చూసి జనాలకు పిచ్చెక్కిపోయింది. ఆ తర్వాత చాలామంది స్టార్ల ఫ్యాన్స్ ఇదే బాటలో నడిచారు. కొన్ని చిత్రాలకు వచ్చిన వసూళ్లు, థియేటర్లలో నెలకొన్న సందడి ఆశ్చర్యపరిచింది. ఐతే ఈ మధ్య రీ రిలీజ్ ట్రెండ్ కొంచెం డల్ అయింది. పాత సినిమాలను ఇంతకుముందులా పట్టించుకోని పరిస్థితి తలెత్తింది. కానీ ఈ రోజు మహేష్ పుట్టిన రోజు సందర్భంగా 'మురారి' సినిమాకు రీ రిలీజ్ ప్లాన్ చేసిన విధానం.. థియేటర్లలో హంగామా చూశాక మహేష్ ఫ్యాన్స్ వ్యవహారమే వేరు అనిపించేలా ఉంది. ఇప్పటిదాకా వచ్చిన రీ రిలీజ్‌లు వేరు.. మురారి వేరు అనేలా ఉంది ఈ రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి చూస్తే. రిలీజ్‌కు కొన్ని రోజుల ముందే అడ్వాన్స్ బుకింగ్స్‌తోనే రూ.2 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేయడం ద్వారా ఆల్రెడీ మురారి సంచలనం రేపింది. ఇక శుక్రవారం పొద్దున మురారి థియేటర్ల దగ్గర సంబరాలు మామూలుగా లేవు. మహేష్ అభిమానుల ఉత్సాహం పతాక స్థాయికి చేరుకుంది. థియేటర్లలో కూడా సందడి ఒక రేంజిలో కనిపిస్తోంది. ఇక దర్శకుడు కృష్ణవంశీ స్వయంగా రీ రిలీజ్ ప్రింట్ రెడీ చేయించడంతో 4కే క్వాలిటీ మామూలుగా రాలేదన్నది సినిమా చూస్తున్న వాళ్ల అభిప్రాయం. షోకు ముందు హీరోగా మహేష్ 25 ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తు చేస్తూ అభిమానులు ప్రత్యేకంగా తీర్చిదిద్దిన షో రీల్ అభిమానులను అమితంగా ఆకట్టుకుంది. ఇక సినిమాలో పాటలు.. కొన్ని సన్నివేశాలకు థియేటర్లలో రెస్పాన్స్ మామూలుగా లేదు. ఈ శుక్రవారం బోలెడన్ని కొత్త చిత్రాలు రిలీజైనా.. వాటికి చెప్పుకోదగ్గ స్పందన లేదు. కానీ 'మురారి' మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో మోత మోగించేస్తోంది.




# సుప్రీంకోర్టు చరిత్రలో ఫస్ట్ టైమ్.. సినిమా ప్రదర్శన ..రీజనేంటి?

అమీర్ ఖాన్ మాజీ భార్య కిరణ్‌రావు తొలిసారిగా దర్శకత్వం వహించిన లాపాట లేడీస్‌విమర్శకుల ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గ్రాసర్ గా నిలిచింది. దాదాపు 50కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ చిత్రం 40కోట్లు సుమారుగా వసూలు చేసింది. అయితే ఈ సినిమాలో లింగ సమానత్వం అనే టాపిక్ ప్రజలను విపరీతంగా ఆకర్షించింది. అంతేకాదు.. ఇది కోర్టు న్యాయమూర్తులను ఆకర్షంచడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రాన్ని ఆగస్టు 9న సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ కోసం ప్రీమియర్ చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. అసలైన గ్లోబల్ స్టార్ ఎవరు? (సుప్రీం న్యాయమూర్తి) ఏడాది పొడవునా జరిగే లింగ సున్నితత్వ కార్యక్రమంలో భాగంగా ఒక ఈవెంట్ ని నిర్వహిస్తుంది. ఈ వేడుకలో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడమే వారి లక్ష్యం. ఈ సందర్భంగా లాపాటా లేడీస్ ప్రీమియర్ వీక్షించేందుకు సుప్రీం న్యాయమూర్తులు ప్రయత్నించడం ఆశ్చర్యకరం. ఈ స్క్రీనింగ్ అనేది సుప్రీం కోర్టు సిబ్బందికి అవగాహన కల్పించడానికి %జజీ×% తీసుకున్న చొరవ. సిబ్బంది కోసం 24/7 ఆయుర్వేద క్లినిక్ వంటి అనేక కోర్టు కార్యక్రమాలు ప్రచారంలో లేవని న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సిబ్బంది మధ్య స్నేహాన్ని ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది. %ూశ్రీంశీ =ఝుం% - నాగ చైతన్య-శోభిత.. మళ్ళీ ఈ గోలేంటి వేణు స్వామీ? నేటి సాయంత్రం లాపాటా లేడీస్ ప్రీమియర్‌కి న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు, రిజిస్ట్రీ సిబ్బంది హాజరవుతారు. ఉన్నత న్యాయస్థానం పరిపాలనా భవన సముదాయంలోని ఆడిటోరియంలో లాపాటా లేడీస్ ప్రీమియర్ నిర్వహించనుండగా.. అమీర్ ఖాన్, కిరణ్ రావు హాజరుకానున్నారు. స్క్రీనింగ్ అనంతరం నిర్మాత అమీర్ ఖాన్, దర్శకురాలు కిరణ్ రావు ప్రేక్షకులతో ముచ్చటించనున్నారు. లాపాటా లేడీస్ స్క్రీనింగ్ ఆలోచన ఎవరిది? అంటే.. వివరాల్లోకి వెళ్లాలి. తొలుత (సుప్రీం న్యాయమూర్తి) భార్య కల్పనా దాస్ , ఆమె సిబ్బంది సినిమా చూసిన తర్వాత ఈ సినిమాని స్క్రీనింగ్ చేయాలనే ఆలోచన వచ్చింది. సుప్రీంకోర్టు 75వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. సామాజిక సమస్యలపై న్యాయవ్యవస్థ నిబద్ధతను ఎత్తిచూపుతూ లపాట లేడీస్ చిత్రాన్ని తెరకెక్కించారు. లింగ సమానత్వంపై దృష్టి సారించి తెరకెక్కించిన అరుదైన చిత్రమిది.